నమస్తే తెలంగాణ
www.ntnews.com

వాణిజ్య



# ఆల్ టైమ్ కనిష్ఠానికి రూపాయి

- **83.38 వద్ద ముగిసిన కరెన్సీ**

ముంబై, నవంబర్ 20: కొద్ది వారాలుగా క్రమేపీ క్షీణిస్తున్న రూపాయి సోమవారం రికార్డు కనిష్ఠస్థాయి 83.38 వద్ద ముగిసింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ (ఫారెక్స్)లో 83.25 వద్ద ప్రారంభమైన రూపాయి చివరకు క్రితం ట్రేడింగ్ రోజుతో పోలిస్తే 12 పైసలు నష్టపోయి 83.38వద్ద ముగిసింది. ఈ నవంబర్ 13న ముగింపు 83.32 ఇప్పటివరకూ రికార్డు కనిష్ఠం. విదేశీ ఫండ్స్ దేశీయ ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాలు జరపడం రూపాయిపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నదని ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) శుక్రవారం మార్కెట్ నుంచి రూ.477.76 కోట్లు వెనక్కు తీసుకున్నారు. ప్రపంచ మార్కెట్లో డాలర్లు బలహీనపడుతున్నప్పటికీ, ఇక్కడ రూపాయి తగ్గడం గమనార్హం. తాజాగా డాలర్ ఇండెక్స్ 0.42 శాతం తగ్గుదలతో 103.48 వద్ద కదులుతున్నది. భారత్ వద్దనున్న కరెన్సీ నిల్వలు తగ్గుతున్నందున రిజర్వ్‌బ్యాంక్ డాలర్లు విక్రయించడానికి వెనుకంజ వేస్తున్నదని, దీంతో రూపాయికి తగిన మద్దతు లభించడం లేదని విశ్లేషకులు తెలిపారు. నవంబర్ 20తో ముగిసిన వారంలో రిజర్వ్ బ్యాంక్ వద్దనున్న ఫారెక్స్ నిల్వలు 462 మిలియన్ డాలర్ల మేర తగ్గి 590.32 బిలియన్ డాలర్లకు చేరాయి.

**ఆర్థిక గణాంకాలు నిరాశాపూరితం**

ఎఫ్‌పీఐల అమ్మకాలతో పాటు ఇటీవల వెలువడిన నిరుత్సాహకర దేశీయ స్థూల ఆర్థిక గణాంకాలు రూపాయిని దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు గత ఏడాదితో పోలిస్తే 37 శాతం నుంచి 39 శాతానికి పెరగడం, ఆర్థిక వ్యవస్థకు కీలకమైన మౌలిక రంగాల వృద్ధి రేటు సెప్టెంబర్ నెలలో 8 శాతానికి పరిమితం కావడం, పారిశ్రామిక రంగం వృద్ధి అక్టోబర్ నెలలో 5.8 శాతానికి తగ్గడంతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జీడీపీ వృద్ధి రేటు 6.3 శాతానికి పడిపోవచ్చున్న అంచనాల నడుమ దేశీ కరెన్సీ నానాటికీ పడిపోతున్నది.

# సహారా నిధులపై కేంద్రం కన్ను

సెబీ ప్రత్యేక ఖాతా నుంచి రూ.25 వేల కోట్లు తెచ్చుకునే ప్రయత్నాలు

SAHARA
INDIA PARIWAR

న్యూఢిల్లీ, నవంబర్ 20: సుప్రీంకోర్టు ఆదేశాలతో సహారా గ్రూప్ మదుపరులకు చెల్లించేందుకు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్దనున్న రూ.25,000 కోట్ల సహారా నిధుల్ని కేంద్ర ప్రభుత్వం తన అధీనంలోకి తెచ్చుకుని వాడుకునే ప్రణాళికకు తెర తీసింది. ప్రత్యేకంగా సహారా-సెబి రిఫండ్ ఖాతాలో ఉన్న రూ.25,000 కోట్లకుపైగా డబ్బును కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియాకు బదిలీ చేసేందుకు తగిన చట్టపరమైన అంశాల్ని పరిశీలిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా సహారా గ్రూప్ అధినేత సుబ్రతారాయ్ ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. రెండు సహారా గ్రూప్ సంస్థలు-సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ (ఎస్ఐఆర్ఈఎల్), సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ (ఎస్‌హెచ్ఐసీఎల్)లు ఆప్షనల్లీ ఫుల్లీ కన్వర్టిబుల్ బాండ్లు (ఓఎఫ్‌సీడీలు) ద్వారా దాదాపు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల నుంచి సమీకరించిన సొమ్మును 15 శాతం వడ్డీతో తిరిగి చెల్లించేందుకు సెబీ వద్ద రూ.24,000 కోట్లు డిపాజిట్ చేయాలంటూ సహారా గ్రూప్‌ను గతంలో సుప్రీం కోర్టు ఆదేశించింది. సుప్రీం ఆదేశాలను అనుసరించి సెబీ వద్ద సహారా గ్రూప్ డిపాజిట్ చేసింది. అయితే సెబీ గత 11 ఏండ్లలో రూ.138.7 కోట్లు మాత్రమే సహారా ఇన్వెస్టర్లకు రిఫండ్ చేసింది. ప్రత్యేకంగా ఓపెన్ చేసిన బ్యాంక్ ఖాతాల్లో ఉంచిన రెండు సహారా గ్రూప్ కంపెనీల సొమ్ము రూ.25,000 కోట్లను మించిపోయింది. 2023 మార్చి 31నాటికి జాతీయ బ్యాంక్‌ల్లో డిపాజిట్ చేసిన మొత్తం రూ.25,163 కోట్లు ఉందని రెగ్యులేటర్ వెల్లడించింది.


**సహారా మదుపరుల ఆచూకీ దొరకకపోతే..**

సహారా నిధుల్ని క్లెయిం చేసుకునేందుకు అందిన దరఖాస్తులు చాలా తక్కువగా వున్నాయని, వాటిలో కొన్ని సహారా తమకు అందించిన డాటాతో మ్యాచ్ కానందున చెల్లింపులు తిరస్కరించినట్టు సెబీ ఇప్పటికే వెల్లడించింది. సహారా చందాదారుల ఆచూకీని సెబీ కనుక్కోలేకపోతే ఆ మొత్తాన్ని భారత ప్రభుత్వానికి ఇవ్వాలని అప్పట్లో సుప్రీం కోర్టు ఆదేశాల్లో పేర్కొన్న సంగతిని కేంద్ర ప్రభుత్వ అధికారి గుర్తు చేస్తూ కన్సాలిడేటెడ్ ఫండ్‌లోకి బదిలీ చేసే అవకాశాల్ని పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఈ నిధుల్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తామన్నారు. అయితే తదుపరి రోజుల్లో క్లెయింలు వస్తే కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి చెల్లించే ప్రాతిపదికన సెబీ ఖాతా నుంచి నిధులు బదిలీ అవుతాయని మరో అధికారి వెల్లడించారు.

# ఫార్మా ఇండస్ట్రీలో హుషారు

**2030 నాటికి 200 బిలియన్ డాలర్లకు**

**భారతీయ ఔషధ పరిశ్రమ చేరుతుందన్న అంచనాలు**



న్యూఢిల్లీ, నవంబర్ 20: దేశీయ ఔషధ రంగ పరిశ్రమకు 2030 నాటికి 4-5 రెట్లు వృద్ధి చెంది దాదాపు 200 బిలియన్ డాలర్లకు చేరే సామర్థ్యం ఉందన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ ఫార్మా ఇండస్ట్రీ పెంచుకుంటున్న ఉత్పాదకత, ఎగుమతుల విలువ మరో ఏడేండ్లలో రూ.16.65 లక్షల కోట్ల (200 బిలియన్ డాలర్లు)కు చేరవచ్చున్న ఆశాభావాన్ని తాజాగా ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శి అరునిష్ చావ్లా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇది దాదాపు 50 బిలియన్ డాలర్లుగానే ఉందన్న ఆయన.. ఏడేండ్లలో మరో 150 బిలియన్ డాలర్లు పెరుగవచ్చని అంచనా వేశారు.

**రెండంకెల వృద్ధి అవసరం**

భారతీయ ఫార్మా ఇండస్ట్రీకి రెండంకెల వృద్ధి అవసరమని చావ్లా అన్నారు. విదేశాల నుంచి దిగుమతుల్ని తగ్గించుకుంటూ.. ఆయా దేశాలకు ఎగుమతుల్ని పెంచుకుంటూపోతే ఏటేటా ఆకర్షణీయ వృద్ధిని అందుకోవచ్చని పరిశ్రమకు సూచించారు. కాగా, ప్రస్తుతం ప్రపంచ ఔషధ రంగంలో భారతీయ సంస్థలకు, వాటి పరిశోధనలకు ప్రధాన గుర్తింపే ఉన్నది. కరోనా వేళ వ్యాక్సిన్ల తయారీలో దేశీయ సంస్థల పాత్రేమిటో విదితమే. ముఖ్యంగా హైదరాబాదీ సంస్థల కృషి అనిర్వచనీయం. ఇక దేశీయ ఫార్మా ఇండస్ట్రీ హబ్‌గా రాష్ట్ర రాజధాని నగరం విరాజిల్లుతున్నది తెలిసిందే.

**స్మార్ట్ థెరపీలదే హవా**

వచ్చే 20-30 ఏండ్లలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయని చావ్లా పేర్కొన్నారు. స్మార్ట్ థెరపీలకు విశేష ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. కాగా, ప్రస్తుత విధానాలను పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పుడే దిగుమతిదారుల నుంచి ఎగుమతిదారులుగా భారతీయ కంపెనీలు ఎదుగుతాయన్న విశ్వాసాన్ని కనబర్చారు. ఈ క్రమంలోనే ప్రభుత్వాలు, కంపెనీల యాజమాన్యాలు కలిసి ముందుకెళ్తే అనుకున్న లక్ష్యాన్ని త్వరగా చేరుకోవచ్చున్నారు.

# ఎస్బీఐ వుయ్‌కేర్ డిపాజిట్ గడువు పెంపు

న్యూఢిల్లీ, నవంబర్ 20: అధిక వడ్డీని ఆఫర్ చేసే ఎస్బీఐ వుయ్‌కేర్ డిపాజిట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు గడువును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పొడిగించింది. ఈ డిపాజిట్ స్కీమ్ ద్వారా 5 నుంచి 10 ఏండ్లవరకూ వివిధ టర్మ్‌ల్లో 7.50 వరకూ వడ్డీని ఎస్బీఐ అందిస్తున్నది ఈ స్కీమ్ గడువును 2024 మార్చి 31 వరకూ పొడిగించారు. తాజా డిపాజిట్లతో పాటు మెచ్యూరిటీ అయిన డిపాజిట్ల రెన్యువల్‌కు ఈ గడువు వర్తిస్తుంది.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 33 | 82-ACHAMPET | GUVVALA BALARAJU | FIR No:62/2021 Lingal Police Station CC No.262/2022 Junior Civil Judge cum JFCM Achampet | U/s.323,447,504 R/w 34 IPC Allegation of voluntary causing hurt, trespass and intentional insult and provocation in furtherance with common intention | -Nil- | -Nil- |
| 34 | 84 SHAD-NAGAR | ANJAIAH YELGANAMONI | -Nil- | -Nil- | CC.No. 764/2013 Railway Court Secunderabad passed conviction orders dated: 11.07.2013 | U/s 146, 147, 174 (A) of Indian Railway Act. Allegation of will full obstruction of Rail (Rail Rokho in Telangana Movement agitation) Imposed to pay Rs. 1500/- as fine |
| 35 | 85-KOLLAPUR | HARSHAVARDHAN REDDY BEERAM | 1.FIR No:211/2018 of Nallakunta Police Station, Hyderabad City, CC No.1351 /2019 IV Additional Chief Metropolitan Magistrate Court at Hyderabad<br>2.FIR No.997/2023 of Narsingi Police Station, Hyderabad City. | Sec. 127-A RP Act, 1951 Allegation of violation of Model code of conduct. The Police has not filed charge sheet & case No. not allotted. The police has filed final report before XIIIthe Addl.Metropolitan, Magistrate, Cyberabad Rajendranagar, Hyderabad and referred the matter has civil nature. The deponent is not aware whether the said final report is accept or not. U/s. 447, 427 R/w 34 IPC Allegation of Tresspass and Mischief causing damage in furtherance with common intention. | -Nil- | -Nil- |
| 36 | 87-NAGAR-JUNA SAGAR | BAGATH KUMAR NOMULA | 1.Crime No:101 of 2021, Thirumalgiri(s) Police Station CC No:181/2023 JFCM Court Nadmanoor Nalgonda District (transferred-information not available)<br>2) Crime No:111 of 2021, Nidmanoor Police Station C.No:183/2023 JFCM Court Nadmanoor Nalgonda District (transferred-information not available)<br>3) Crime No:106 of 2021, Thirumalgiri(s) Police Station CC No:74/2022 JFCM Court Nadmanoor Nalgonda District (transferred-information not available) | 188,269, Sec 51(b) of DM Act-2005 Not wearing the face mask in public place and not mainting physical distance during bye-election-2021 campaign<br>269,188 IPC 51(b) DM Act Not wearing the face mask in public place and not maintain physical distance during bye-election 2021 campaign<br>188,269, Sec.51(b) of DM Act-2005 Not wearing the face mast in public place and not maintaining physical distance during bye-election 2021 campaign. | -Nil- | -Nil- |
| 37 | 89-HUZUR-NAGAR | SAIDIREDDY SHANAMPUDI | 1.Cr.No:237/2019 Huzurnagar Police Station, Huzurngar Town, Suryapet Dist Spl.JFMC for Excise cases Hyd. CC.No:645/2022<br>2.Cr.No:216/2018 Garidepally Police Station, Garidepally Mandal,Suryapet Dist Judicial First class Magistrate, Huzurnagar, Huzurnagar Town, Suryapet District. CC.No:53/2019<br>3) Cr.No:270/2019 Garidepally Police Station, Garidepally Mandal Suryapet Dist Spl. JFMC for Excise cases Hyd. CC.No:664/2022<br>4) Cr.No:200/2018 Nereducherla Police Station, Nereducherla Town Suryapet District Spl.JFMC for Excise cases Hyd. CC. No:669/2022<br>5) Cr.No:32/2020 Nereducherla Police Station, Nereducherla town Suryapet District Spl. JFMC for Excise cases Hyd. CC.No:671/2022 | Sec.341 & 188 IPC & Sec 30 Police Act Disobedience & Wrongful restrain Sec 188 IPC & Sec 3 of Police Act Disobedience Sec 353 & 504 IPC Deterring public servant & Insult Sec 188 IPC Disobedience Sec 186 & 427 IPC & Sec 3 PDPP Act Obsruction & Mischief causing damange to public property | -Nil- | -Nil- |
| 38 | 90-KODAD | BOLLAM MALLAIAH YADAV | 1)FIR No: 77/ 2014 PS:Nadigudem Trail CC :737/ 2017 Excise Court, Nalgonda | 188 IPC Allegation of Disobedience against public servant | CC No:110/2020 Special Sessions Judge for Trail of Criminal Cases relating to Elected MPs and MLAs of the state of Telangana Conviction orders, dated: 19.07.2021 | U/s 143, 341 r/w, 149 IPC Allegations of Unlawful Assembly and wrongful Restrainment i)Convicted U/s.255(2) of Cr.P.C for offence under section 143 of IPC on 19.07.2021 imposed to pay a fine of Rs. 3,000/- ii)Convicted U/s 255(2) of Cr.P.C for offence under section 341 r/w 149 of IPC on19.07.2021 imposed to pay fine of Rs. 500/- |
| 39 | 91-SURYAPET | GUNTAKANDLA JAGADISH REDDY | FIR No:143 of 2021, dated 13.04.2021 Haliya Police Station (Summons not yet served as such not aware of the case Number and Court) | U/s.188,506 IPC Summons not received as such not having the knowledge about description of the offence | -Nil- | -Nil- |
| 40 | 92-NALGONDA | BHUPAL REDDY KANCHARLA | .FIR No:116/2014 Police Station Nalgonda I Town CC.No:1193 of 2019 Spl.JFCM(Mobile Nalgonda)<br>2.FIR No:282/2021 Police Station, Nalgonda-Rural SPl. JFCM Mobile Court, Nalgonda | 188 of IPC Violating the Rules and orders of the Election Commission<br>143,188 R/w 149 of IPC Without wearing the face mask andcould not take any precautionary measures of Covid-19 and also violated the model code of conduct Rule of MLC Elections. | -Nil- | -Nil- |
| 41 | 93-MUNUGODE | PRABHAKAR REDDY. KOOSUKUNTLA | 1.FIR No:534/11, Hayathnagar Police Station, Rangareddy District CC No:110/2015 Spl.Magistrate Hayathnagar | U/s. 341,427 and 188 I PC Allegation of Wrongful confinement, Tresspass and diobdience for an order duly promulgated by a public servant during Telangana Agitation. | CC No:1941/2009 XIV Metropolitan Magistrate Cyberbabad Convicted orders dated:18.09.2012 | U/s 138 of Negotable Instrument Act Cheque Dishonored Case. Simple imprisonment for one month CRL RP No:100/2012 on the file of II ADJ.RR District- both parties compromised in Lok adalath and the appeal was allowed and disposed by acquitting the appellant |
| 42 | 95-NAKREKAL | CHIRUMARTHY LINGAIAH | FIR No:115/2013 of Police Station Kattangoor CC No:43 of 2014 on the file of Judl.Magistrate of First Class at Nakrekal (Writ petition has been filed for quashing the proceedings before Hon'ble High Court, Hon'ble High Court granted stay of all proceedings in the case vide CRLP No:2758/2018 | 188 IPC, 127(a) of People's Representation Act 1950 In view of Gram Panchayat elections, Government have promulgated orders as per Section 30 police Act-1861 not to conduct any rally, meeting or conference for 24 hours without prior permission of Govt. on 24.07.2013, In disobedience of said promulgated order, meeting was conducted on 24.07.2013 at 19.20 hrs at Kalmera village with 100 people attended and another meeting was conducted on the same day at 20.00 hrs at Parada with 200 peoples in which SriChirumurthy Lingaiah has attended | CC.No:79 of 2018 Spl.Sessions Judge for Trail of Criminal cases relating to Elected MPs and MLAs of the State of Telangana, Hyderabad conviction orders, dated: 05.03.2021 | U/s. 143,147,448,290 IPC read with Sec.149 IPC Chirumathry Lingaiah(A4), Komatireddy Venkata Reddy(A-1) and 17 others formed unlawful assembly and criminally trespassed into the newly constructed RDO Building at Ramagiri, Nalgonda by opened the said building due to political gain on 10.08.2015 at 12.20hrs at New RDO Office, Nalgonda Imposed to pay a fine of Rs. 4,200/- |
| 43 | 97-ALAIR | GONGIDI SUNITHA | -Nil- | -Nil- | S.T.C.No:680 of 2014 Judl.First Class Magistrate for Railways, Kazipet convicted orders dated:15th December 2017 | U/s.147, 145(b) of Railway Act. Demanding Separate Telangana State and conducted Telangana Dhum dham and vanta Varpu on the Railway Track Imposed a fine of Rs. 850/- |
| 44 | 100-PALAKURTHI | DAYAKAR RAO ERRABELLI | 1)FIR No:36/2007 P.S. D.Hirehal, Ananthapur District Andhra Pradesh State CC No:52/2018(Old CC No:257/2008) Special Court for Trail of Criminal Cases relating to elected MPs and MLAs at Vijayawada of A.P.State<br>2)FIR No:35/2007, P.S. D.Hirehal, Ananthapur District Andhra Pradesh State CC No:51/2018(Old CC No:256/2008) Special Court for Trail of Criminal Cases relating to elected MPs and MLAs at Vijayawada of A.P.State<br>3)FIR No:34/2007, P.S. D.Hirehal, Ananthapur District Andhra Pradesh State CC No:50/2018(Old CC No:119/2009) Special Court for Trail of Criminal Cases relating to elected MPs and MLAs at Vijayawada of A.P.State | U/s.353 IPC Allegation of obstruction of Government Servant in discharging his duties Pending for Trail (CRLP No:2667/2018 for Quash the proceedings is pending before the Hon'ble High Court of A.P.)<br>U/s.353 IPC Allegation of obstruction of Government Servant in discharging his duties Pending for Trail (CRLP No:2671/2018 for Quash the proceedings is pending before the Hon'ble High Court of A.P.)<br>U/s.143,188,447,186,506 R/w 149 IPC Allegation of formed into un-lawful assembly tres-passed into mines Pending for Trail (CRLP No:722/2014 for Quash the proceedings is pending before the Hon'ble High Court of A.P.) | -Nil- | -Nil- |